నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644

సంచిక : 39 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 16-06-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

చీకటి సమయాన యేకమ్ముగా రాత్రి
తిరుగుటెల్లగాదు ధీరుడనగ
చిక్కులెన్నియున్న చిరునవ్వు చిందించి
నడుచునట్టి నరుడు నాగరికుడు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# ఇరాన్, అమెరికా మధ్య సీజ్ ఫైర్



## నాలుగు నెలపాటు కొనసాగిన వార్

- 14 అంశాలతో కూడిన శాంతి ఒప్పందంపై 19 సంతకాలు
- పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన డీల్
- స్విట్జర్లాండ్ వేదికగా సంతకాలు చేస్తామన్న అమెరికా, ఇరాన్
- ట్రంప్ ప్రకటనతో వెంటనే తెరచుకున్న హార్ముజ్ జలసంధి
- ఇంజన్లు స్టార్ట్ చేయండి.. ఆయిల్ కంపెనీలకు ట్రంప్ పిలుపు
- యుద్ధం ముగియడంతో ఆయిల్ ధర భారీగా పతనం

2 లో

ప్రపంచ దేశాలను నాలుగు నెలలుగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న అమెరికా, ఇరాన్ యుద్ధానికి బ్రేక్ పడింది. ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్, పాకిస్థాన్ ప్రధాని మెహబాజ్ విడివిడిగా అధికారికంగా ధృవీకరించారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించాలని, యుద్ధాన్ని శాశ్వతంగా ముగించాలని ఈ డీల్ ఎంతో సహాయపడుతుందని ట్రంప్ తన బ్రైట్ నోట్ ద్వారా వెల్లడించారు. ఈ నెల 19న స్విట్జర్లాండ్ వేదికగా ఈ చారిత్రాత్మక ఒప్పందం అధికారికంగా సంతకాలు జరగనున్నాయి. - న్యూస్ డెస్క్, ఆంధ్రప్రభ



### తెలంగాణలో 19 నుంచి
# భారీ వర్షాలు

- ఉన్నతాధికారులు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్ష
- వాతావరణ హెచ్చరికలపై నిరంతర నిఘా ఉంచాలి
- విపత్తు నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధం
- భారీ వర్షాలు కురిసే ప్రాంతాలను ముందే గుర్తించండి
- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ లక్ష్యం
- వర్షాకాలం ముగిసే వరకు రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం
- క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా

-మిగతా 2 లో



### విదేశంలో..
# వందేమాతరం

- స్లోవేకియా చేరుకున్న ప్రధాని మోదీ
- భారత దేశ గీతాలాపనతో స్వాగతం
- ఆ దేశ అధ్యక్షుడు పీటర్‌తో చర్చలు
- వాణిజ్యం, సాంకేతికతలో పరస్పర సహకారం
- పెట్టుబడులే లక్ష్యంగా మోదీ, పీటర్ మధ్య చర్చలు
- ఎక్స్‌లో వివరాలు పోస్టు చేసిన ప్రధాని

న్యూఢిల్లీ

యూరప్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం స్లోవేకియా చేరుకున్నారు. మోదీ రాక సందర్భంగా అక్కడి మహిళలు ముక్తకంఠంతో వందేమాతరం గీతాన్ని ఆలపిస్తూ సాదరంగా స్వాగతించారు. ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినీతో మోదీ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, సాంకేతికతలో పరస్పర సహకారం, పెట్టుబడులే లక్ష్యంగా మోదీ, పీటర్ నడుమ చర్చలు సాగనున్నాయి. కాగా, దేశ రాజధాని బ్రటిస్లావా చేరుకున్న మోదీ రెండు రోజుల బస చేయనున్నారు. తన పర్యటనతో భారత్ – స్లోవేకియా సంబంధాలు మెరుగుపడతాయని ప్రధాని ఎక్స్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

-మిగతా 2 లో

### మెట్రో విస్తరణకు బీజేపీ, బీఆర్ఎస్
# అడ్డంకులు

## కేసీఆర్, కేటీఆర్‌ల డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి రాజకీయం!

- కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహకారం
- గుజరాత్, ఆంధ్రాకు నిధులిచ్చి.. హైదరాబాద్‌కు మొండిచేయి
- ఎల్ అండ్ టీ రుణ బదిలీని అడ్డుకున్న కిషన్‌రెడ్డి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులుండవనే బీజేపీ భయం
- మెట్రో నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానిస్తాం
- ఎన్నికల సాయానికి బీజేపీ చెల్లిస్తున్న 'గురుదక్షిణ'
- మోదీ హామీల అమలుపై చర్చకు రేవంత్ రెడ్డి సవాల్
- ప్రధాని సూచనలను కేంద్రమంత్రే తుంగలో తొక్కుతున్నారు!



హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నిర్లక్ష్యం, రాజకీయ కారణాల వల్లే ప్రాజెక్టు ఆలస్యమైందని విమర్శించిన ఆయన, మెట్రో విస్తరణకు అవసరమైన నిధులు, అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణపై వివక్ష కొనసాగితే ప్రజల ముందే కేంద్రాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.

2 లో

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

- ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం
- లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు
- హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ
- ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్న ఆంధ్రప్రదేశ్
- ఎపిని సందర్శించండి..పెట్టుబడులు పెట్టండి
- సింగపూర్‌లో ప్రముఖ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ



2 లో



### డిమాండ్ ఉన్న వరి వంగడాలకే
# ప్రోత్సాహం

- తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- రైతులు వాటినే పండించేలా దిశా నిర్దేశం
- మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
- ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

హైదరాబాద్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు.

-మిగతా 2 లో

# యువత కలలపై కేంద్రం దెబ్బ!



- వరుస లీకేజీలపై రాహుల్ ఫైర్
- ఏళ్ల శ్రమను బుడిదపాలు చేస్తున్నారు!
- పరిపాలనా వైఫల్యంతోనే నిరుద్యోగం
- జూలై 14 వరకు దేశవ్యాప్త ఆందోళనలు
- బుధవారం 'కోటా'లో భారీ నిరసన

న్యూఢిల్లీ జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): దేశంలో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు, ఉద్యోగ నియామకాల్లో ఆలస్యాన్ని నిరసిస్తూ కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిరసన చేపట్టనున్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో

-మిగతా 2 లో



# తెలంగాణలో మ్రోగిన బడిగంటలు

- మళ్లీ రోడెక్కిన స్కూల్ బస్సులు, ఆటోలు
- విద్యార్థులకు ఉపాధ్యాయుల ఘన స్వాగతం
- తొలిరోజే ఉచిత పాఠ్యపుస్తకాలు, అల్పాహారం పంపిణీ
- హాజరు శాతంపై 'అమావాస్య' సెంటిమెంట్ ప్రభావం

హైదరాబాద్,

వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్‌మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు..

-మిగతా 2 లో

### సింగరేణిని ప్రైవేట్ పరం
# చేసే కుట్రలు

## రూ. 50 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఓపెన్ కాస్ట్‌ల విస్తరణతో సంస్థకు తీరని నష్టం
- వారసత్వ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం
- కాసిపేటలో వారం రోజుల 'బొగ్గుబాయి బాట' ప్రారంభం
- కూలీలతో కలిసి భూగర్భ గనిలోకి వెళ్లిన కవిత
- కార్మికులను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- హెచ్ఎమ్ఎస్‌తో కలిసి ఉమ్మడి పోరాటానికి పిలుపు
- బొగ్గుబాయిబాట కార్యక్రమంలో టిఆర్ఎస్ చీఫ్ కవిత




మంచిర్యాల, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు జరుగుతున్నాయని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆరోపించారు. కొత్త బొగ్గు బావులు తెచ్చుకుంటే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని, మన హక్కైన డిపెండెంట్ ఉద్యోగాల కోసం రాజీలేని పోరాటం చేయాల్సి ఉందన్నారు. సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే.. వెంటనే సింగరేణికి బకాయి ఉన్న 50 వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో

# విదేశంలో.. వందేమాతరం

మొదటి తరువాయి

"రాజధాని బ్రతిస్లావా చేరుకున్నా. భారత్ – స్లోవేకియా మధ్య సంబంధాల బలోపేతానికి, కొత్త వ్యాపారాలు, సహకారం వంటివి సాధ్యపడేందుకు ఈ పర్యటన దోహదపడనుంది. అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినీ, ప్రధాని ఫికోతో ఫలవంత మైన చర్చలు జరపాలని భావిస్తున్నా" అని ప్రధాని ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించారు. స్లోవేకియాకు 1993లో స్వతంత్రం వచ్చాక ఆ దేశానికి వెళ్ళిన మొదటి భారత ప్రధాని మోదీనే కావడం విశేషం.

# తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

మొదటి తరువాయి

ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణకే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# యువత కలలపై కేంద్రం దెబ్బ!

మొదటి తరువాయి

ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా మొదట రాజస్థాన్‌లోని కోట పట్టణంలో రాహుల్ ఆందోళన చేపట్టనున్నారు. ఈ ఆందోళన కార్యక్రమానికి విద్యార్థులు, యువత, నిరుద్యోగులు తరలిరావాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఈ నెల 17, బుధవారం నాడు ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్ నేతలు, విద్యార్థి సంఘాల నేతలు పాల్గొంటారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా కేంద్రంపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. దేశంలోని విద్యార్థులు, యువత, నిరుద్యోగుల కలల్ని కేంద్రం అణిచివేస్తోందన్నారు. యువతకు సమాన అవకాశాలను అందడం లేదని, పరీక్షల నిర్వహణలో అస్థిరత వల్ల విద్యార్థుల శ్రమ, సాధన వృథాగా పోతున్నాయన్నారు. వ్యవస్థలో వైఫల్యం, నియామకాల్లో లోపాల కారణంగా ఎందరో నిరుద్యోగులు, ఆశావహులు ఇబ్బందులు పడుతున్నారని రాహుల్ విమర్శించారు. పేపర్ లీక్ కావడం, మళ్లీ పరీక్ష నిర్వహించడం, నియామక ప్రక్రియ ఆలస్యం కావడం పరిపాలనా వైఫల్యంకంటే.. యువత భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. ఈ పరీక్షల కోసం వాళ్లు ఏళ్లతరబడి కఠోర సాధన చేస్తారని గుర్తు చేశారు. అంత కష్టపడ్డ వారు అవకాశాలు పొందలేక.. నిరాశ, నిస్పృహలోకి వెళ్తున్నారని రాహుల్ గుర్తు చేశారు. అధికారంలో ఉన్నవాళ్లు వీటిని వినలేనప్పుడు.. ప్రజలు తమ గొంతుకను మరింత గట్టిగా వినిపించాలి. సమష్టిగా స్పందించాలి" అని రాహుల్ కోరారు. దేశ యువత కోసం, వారి భవిష్యత్ కోసం ఈ ఉద్యమాన్ని నడుపుతున్నట్లు రాహుల్ వెల్లడించారు. జులై 14 వరకు రాహుల్ పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# సింగరేణిని ప్రైవేట్ పరం చేసే కుట్రలు

మొదటి తరువాయి

అండర్ గ్రౌండ్ మైనింగ్‌ను రద్దు చేసి, ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను పెంచుతూ సింగరేణి ఉనికిని దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలో చేపట్టిన బొగ్గుబాయి కార్యక్రమంలో భాగంగా.. కాసిపేట మైన్-1ను ఆమె సందర్శించారు. నేరుగా గనిలోకి వెళ్లి కార్మికులతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న కష్టాలను, సమస్యలను అడిగి తెలుసు కున్నారు. కాసిపేట నుంచే వారం రోజుల పాటు సాగనున్న ఈ 'బాయి బాట' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా అవతరించిన టిఆర్ఎస్ కు సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కావాలని ఆమె కోరారు. వారసత్వ ఉద్యోగాల్లో సింగరేణి కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. సింగరేణి సంస్థ పరిరక్షణ కోసమే.. టీఆర్ఎస్, హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పని చేస్తున్నాయని చెప్పారు. పాలసీలు రూపొందించాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలే అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ.. కార్మిక రంగాన్ని మభ్యపెడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడానికి హెచ్ఎంఎస్‌తో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో, ఆ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనూ మనం కలిసి పనిచేశాం. నేను ఎక్కడున్నా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాడాను. గతంలో మెడికల్ బోర్డు కోసం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌ను ముట్టడించిన చరిత్ర మనది. కానీ ఈ ప్రభుత్వంలో.. సర్వసాధారణంగా జరగాల్సిన పనుల కోసం కూడా కార్మికులు రో÷-డడెక్కి పోరాడాల్సి వస్తోంది అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీ, హైదరాబాద్‌లలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎంలు.. ఇక్కడికి వచ్చి కార్మికులకే వినతిపత్రాలు ఇస్తూ మభ్యపెడుతున్నారని కవిత మండిపడ్డారు. ఐటీ సమస్యలను తీర్చడంలో, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పుడున్న కార్మికుల్లో ఎక్కువ మంది యువకులే ఉన్నారని.. కానీ వారి పిల్లల చదువుల కోసం సరైన స్కూళు ,, వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులు లేవని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. అన్నింటిలో ప్రైవేట్‌ను తీసుకొచ్చి వైద్యాన్ని ఖరీదు చేస్తున్నారని మండిపడ్డారు. అందుకే.. కార్మికుల రక్షణ కోసం, వారి కుటుంబాల సంక్షేమం కోసం 'తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం' అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చిందని కవిత ప్రకటించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ స్థాయిలో, జేబీసీసీ లో కార్మికుల హక్కుల కోసం హెచ్.ఎమ్.ఎస్. అధ్యక్షుడు రియాజ్‌తో కలిసి టిఆర్ఎస్. సంయుక్తంగా, రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీ స్థాపించాక సింగరేణిలో ఇదే తన మొదటి యాత్ర అని పేర్కొంటూ.. కార్మికుల దీవెనలు ఎల్లప్పుడూ తమపై ఉండాలని కవిత కాంక్షించారు.

# తెలంగాణలో మ్రోగిన బడిగంటలు

మొదటి తరువాయి

ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న బుధవారం, 19న శుక్రవారం ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

# ఇరాన్, అమెరికా మధ్య సీజ్ ఫైర్

**-14 అంశాలతో కూడిన శాంతి ఒప్పందంపై 19 సంతకాలు**
**-పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వంతో కుదిరిన డీల్**
**- స్విట్జర్లాండ్ వేదికగా సంతకాలు చేస్తామన్న అమెరికా, ఇరాన్**
**- ట్రంప్ ప్రకటనతో వెంటనే తెరచుకున్న హార్ముజ్ జలసంధి**
**- ఇంజన్లు స్టార్ట్ చేయండి.. ఆయిల్ కంపెనీలకు ట్రంప్ పిలుపు**
**-యుద్ధం ముగియడంతో ఆయిల్ ధర భారీగా పతనం**



న్యూఢిల్లీ

**పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తిత్వం**

ఈ సుదీర్ఘ యుద్ధాన్ని ఆపడానికి పొరుగు దేశాలైన పాకిస్థాన్, ఖతార్ కీలక మధ్యవర్తులుగా వ్యవహరించాయి. రెండు దేశాల ప్రధానులతో మాట్లాడి యుద్ధ విరామకు ఒప్పించాయి. ఈ డీల్ ప్రకారం లెబనాన్ ప్రాంతంతో సహా అన్ని వైపులా జరుగుతున్న సైనిక చర్యలను తక్షణమే, శాశ్వతంగా నిలిపివేయడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ప్రపంచ వాణిజ్య నీతి అత్యంత కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ జల సంధిని అన్ని రకాల అంతరాయం లేకుండా 30 రోజుల్లోగా పూర్తిగా తెరిచేందుకు ఇరాన్ ఒప్పుకుంది. దీనికి బదులుగా ఇరాన్ ఒకేసారిపై విధించిన నాకాబందీని అమెరికా వెంటనే తొలగించింది.

**అంగీకారం కుదిరిన 14 ముఖ్యమైన అంశాలు**

ఇరాన్ అధికారిక వార్తా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. శాంతి ఒప్పందంలో 14 ప్రధానాంశాలపై ఇరు దేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. వాటి ప్రకారం.. యుద్ధాన్ని వెంటనే ముగించడం, ఇరాన్ అంతర్గత విషయంలో అమెరికా జోక్యం చేసుకోకపోవడం, ఇరాన్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకోవడం జరుగనుంది. అలాగే ఇరాన్ ఆయిల్ విక్రయాలపై ఉన్న ఆంక్షలను సడలించి, ఆ డబ్బును ఇరాన్ తిరిగి పొందేలా చూస్తారు. వీటితో పాటు యుద్ధంలో దెబ్బతిన్న ఇరాన్ పునర్నిర్మాణం కోసం అమెరికా, దాని మిత్రదేశాలు కలిసి దాదాపు 300 బిలియన్ డాలర్లు (సుమారు ?25 లక్షల కోట్లు) ఆర్థిక సహాయాన్ని అందించనున్నాయి. ఇరాన్ అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం తాము ఎప్పటికీ అణు ఆయుధాలను తయారు చేయబోమని హామీ ఇచ్చింది. అలాగే అమెరికా బ్యాంకుల ద్వారా ఫ్రీజ్ అయిన ఇరాన్కు చెందిన 24 బిలియన్ డాలర్ ఆస్తులను విడుదల చేస్తానని ఇరాన్కు హామీ ఇచ్చారు. చర్చలు జరుగుతున్న 60 రోజుల పాటు అమెరికా ఎలాంటి కొత్త ఆంక్షలు కానీ, సైనిక చర్యలు కానీ చేపట్టకూడదు. ఈ 14 అంశాలపై ప్రాథమిక అవగాహన కుదిరినప్పటికీ, కొన్ని కీలకమైన సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాగానే మిగిలిపోయాయి. ముఖ్యంగా ఇరాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన యురేనియం నిల్వలను పూర్తిగా నాశనం చేయాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే.. ఇరాన్ మాత్రం ఆ యురేనియంను నాశనం చేయకుండా, తక్కువ సంధత కలిగిన రూపంలో తమ దేశంలోనే ఉంచుకోవడానికి అనుమతించాలని కోరుతోంది. ఈ విషయంలో ఇరు దేశాల మధ్య స్పష్టత రాలేదు. ఇరాన్ విదేశాంగ మంత్రి కాతేం గరీబాఖానీ మాట్లాడుతూ.. అమెరికా ఈ 60 రోజుల్లో తన వాగ్దానాలను ఎలా నిలబెట్టుకుంటుందో చూసిన తర్వాతే తాము తుది ఒప్పందంపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

**సంకతాల వేడుకకు డోనాల్డ్ ట్రంప్ వెళ్తారా?**

నిమిషంలో ఈ కార్యక్రమానికి వచ్చే ఛాన్స్ ఉందని సంకేతాలు ఇచ్చారు. కానీ భద్రతా కారణాల దృష్ట్యా, ఫ్రాన్స్‌లో జరగబోయే జీ7 సదస్సు షెడ్యూల్ కారణంగా దీనిపై ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోలేదు. సాధారణంగా అమెరికా సెనేట్ సిబ్బంది నిబంధన ప్రకారం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఇద్దరూ ఒకేసారి విదేశీ పర్యటనలకు వెళ్ళకూడదు. కాబట్టి ట్రంప్ లేదా జెడి వెన్స్‌లలో ఎవరో ఒకరు మాత్రమే స్విట్జర్లాండ్ వెళ్లే అవకాశం ఉంది.
మరోవైపు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ఈ ఒప్పందంపై స్పందించారు. ప్రపంచశాంతికి అత్యంత కీలకమైన హాట్ టాపిక్ అయిన ఇరాన్ తో తెరదించామని, ఆశించిన ఫలితం పూర్తిగా లభించిందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్‌పై విధించిన ఎగుమతి వాణిజ్య దిగ్బంధనాన్ని పూర్తిగా తొలగిస్తున్నట్లు ట్రంప్ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలు వాణిజ్య ఉద్రేకం ఎడతెగలేదు.. అతి తక్కువ ఎందుకు? మీ పిడికిలి స్టార్ట్ చేయండి.. ఆయిల్ తెరకనిపించు మొదలుపెట్టండి అంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో జోష్ నింపింది.

**ఆయిల్ ధరలు పతనం..**

ఈ శాంతి ఒప్పందంతో అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉండున్నావని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. యుద్ధం ముగిసి, వాణిజ్య మార్గాల తెరుచుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా వ్యాపార వాణిజ్యాలు మళ్ళీ పుంజుకున్నాయి. కాగా, సోమవారం అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. దాదాపు 4 శాతం మేర తగ్గాయి. నిన్నటి వరకు 112 డాలర్లుగా ఉన్న బ్యారెల్ ధర ఒక్కసారిగా 84 డాలర్లకు పడిపోయింది.. రానున్న రోజుల్లో ధర మరింత తగ్గుతుందని భావిస్తున్నారు.

# మెట్రో విస్తరణకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డంకులు

- కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సహకారం
- గుజరాత్, ఆంధ్రాకు నిధులిచ్చి.. హైదరాబాద్‌కు మొండిచేయి
- ఎల్ అండ్ టీ రుణ బదిలీని అడ్డుకున్న కిషన్‌రెడ్డి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులుండవనే బీజేపీ భయం
- మెట్రో నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి శాలువా కప్పి సన్మానిస్తాం
- ఎన్నికల సాయానికి బీజేపీ చెల్లిస్తున్న 'గురుదక్షిణ'
- మోదీ హామీల అమలుపై చర్చకు రేవంత్ రెడ్డి సవాల్
- ప్రధాని సూచనలను కేంద్రమంత్రే తుంగలో తొక్కుతున్నారు!



హైదరాబాద్

మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డికి అంత తెలివిలేదని.. కేటీఆర్ చెప్పిందే చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మెట్రోలో ప్రయాణించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచిస్తున్నారని తెలిపారు. ప్రధాని సూచనలను తాము అమలు చేయాలని చూస్తుంటే.. ఆయన ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఫేజ్-1ను కేంద్రం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ఫేజ్-2 నిర్మించుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతులు, నిధులు వచ్చాయని ప్రస్తావించారు. హైదరాబాద్‌కు మాత్రం అనుమతులు, నిధులు ఎందుకు రావట్లేదని ప్రశ్నించారు. విశాఖపట్నం మెట్రో నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. తెలంగాణపై కేంద్రానికి ఎంత వివక్ష ఉందో ఈ విషయంలో అర్థమవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. మొదటి దశలో రూ.15 వేల కోట్లతో పూర్తి కావాల్సిన మెట్రో రైలు నిర్మాణ వ్యయం రూ.22 వేల కోట్లకు పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని విమర్శించారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. అయితే, ఏడాదికి రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఆ సంస్థ ఒప్పుకోవట్లేదని వివరించారు. రూ.30వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తుల్ని రూ.15వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉంది. ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల రుణాలు ఇప్పించాం. ఆ మొత్తానికి 4 శాతం వడ్డీగా రుణం ఇప్పించాం. రేవంత్‌రెడ్డిని తేలికగా పని చేయిస్తే.. తెలంగాణలో భాజపాకి ఇబ్బందులు వస్తాయని సహచర కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్‌కు కిషన్‌రెడ్డి చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా.. లోన్ డబ్బులు ఎల్అండ్‌టీకి ట్రాన్స్‌ఫర్ కాలేదన్నారు. ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. తెలంగాణ నుంచి కేంద్ర క్యాబినెట్‌లో ఉన్న కిషన్‌రెడ్డికి నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్ కలిసి ఆయన మెట్రో ఫేజ్-2ను అడ్డుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపాకు కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోలకు అనుమతులిచ్చి హైదరాబాద్‌కు ఆపారు. తెలంగాణపై కేంద్రం వివక్ష కొనసాగిస్తోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం వద్దే మెట్రో ఫేజ్-2 ఆగింది. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్‌ను కేంద్రం ప్రకటించింది. అది ఇంకా సాకారం కాలేదు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చి నెరవేర్చలేదు. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని అన్నారు. అన్నింటికీ బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే.. మేమూ చేస్తాం అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి



అమరావతి

ఏపీకి 1,000 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని.. లాజిస్టిక్స్ పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టవిటీ ఉందని సీఎం చెప్పారు. లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. హార్టికల్చర్‌పై లక్ష కోట్లు ఇన్వెస్ట్ చేయబోతున్నామని.. ఆక్వాకల్చర్‌లో నంబర్ 1గా ఉన్నామని వివరించారు. సింగపూర్ పర్యటనలో భాగంగా వివిధ ప్రముఖ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిరోజు పర్యటనలో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై గ్రూప్‌తో చర్చలు జరిపారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ఆహార ఉత్పత్తులకు వాల్యూఎడిషన్ ద్వారా ఎగుమతులకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏపీలో అపార అవకాశాలు ఉన్నాయని... ప్రొడక్షన్‌లో కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు. 'ఏపీని సందర్శించండి... రాష్ట్రంలో ఉన్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టండి' అంటూ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. గూగుల్ క్లౌడ్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై ఇరువురి మధ్య చర్చకు వచ్చింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని సీఎం కోరారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తిమంతం చేసేందుకు ఆధునిక క్లౌడ్ సాంకేతికతల వినియోగంపై చర్చించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్తరించాలని భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

మొదటి తరువాయి

ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. రైతులకు నష్టాలు రాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళిక చేపట్టాలని సూచించారు. నాణ్యమైన బియ్యం ఉత్పత్తి, నిల్వ, మార్కెటింగ్ వ్యవస్థలను బలోపేతం చేయాలని నిర్ణయించామని చెప్పారు. రైతులకు లాభదాయకమైన, ఎగుమతి అవకాశాలు ఉన్న వంగడాలపై ప్రత్యేక ప్రోత్సాహకాలని పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తి, ధాన్యం కొనుగోలు, నిల్వ సదుపాయాలపై నిరంతర సమీక్షా సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. తెలంగాణను అధిక విలువ కలిగిన వరి ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు చేపట్టాలని నిర్దేశిరచారు. రైతు ఆదాయం పెంపు, మార్కెట్ అనుసంధానానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించామని అన్నారు. రైతులకు మెరుగైన ధరలు వచ్చేలా మార్కెట్ డిమాండ్ ఆధారిత వ్యవసాయ విధానాన్ని అమలు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు.

# కనబడుటలేదు



కరీంనగర్ కు చెందిన కుర్జి శ్రీనివాస్ స్వామి (50) కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా గమనించిన వారు వెంటనే 9014662942 నంబర్‌కు సమాచారం అందించి కుటుంబ సభ్యులకు సహకరించాలని జాతీయ ఆధ్యాత్మిక చైర్మన్ కుర్జి ఆదిశేషు వర్ధన స్వామి కోరారు.

## టీపీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే



**దేవరకొండ, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ను దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతం, అలాగే దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, "ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలి. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుంది" అని అభిప్రాయపడ్డారు. అలాగే నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజల అవసరాలకు అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ భేటీ ద్వారా కాంగ్రెస్ పార్టీ, ప్రజా సేవకు సంబంధించిన పలు కీలక అంశాలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నట్లు పేర్కొన్నారు.

## సీఐని సన్మానించిన పాత్రికేయులు



సీఐ రంజిత్ రావు ను సన్మానిస్తున్న ఎలిగేడు మండల పాత్రికేయులు.

**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుల్తానాబాద్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్ రావును ఎలిగేడు మండల పరిధిలోని పాత్రికేయులు సోమవారం శాలువాతో సత్కరించారు. సీఐగా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన సందర్భంగా విలేకరులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో పలు అంశాలపై పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## డీసీహెచ్ఎస్ గా డాక్టర్ అనురాగిణి రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ గా డా. అనురాగిణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు వైద్యాధికారులు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆమె నాయకత్వంలో జిల్లా ప్రజారోగ్య సేవలు మరింత మెరుగుపడతాయని వైద్య అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చేనేత సహకార సంఘానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ



**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ శ్రీ శ్రీనివాస చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం శివపల్లిలోని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గోలి పద్మ, ఉపాధ్యక్షుడు గుండ రాజేశం, కోశాధికారి ఎనగంటి ఆగయ్యతో పాటు డైరెక్టర్లు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, "చేనేత రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిది. చేనేత కార్మికుల అభ్యున్నతికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. అర్హులైన కార్మికులకు పథకాలు చేరేలా ప్రత్యేక కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే చేనేత సహకార సంఘం అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ తోడ్పాటునందిస్తానని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గ సభ్యులను అభినందిస్తూ, సంఘ ప్రగతికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాలకవర్గ సభ్యులు కూడా సంఘ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సీఎం విజయ్ బర్త్‌డే రోజున కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**చెన్నై:జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**



తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ తన పుట్టిన రోజున కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. జూన్ 22వ తేదీన ఆయన జన్మదినోత్సవం జరుపుకోనున్నారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త తరహా రేషన్ కార్డులను అందివ్వనున్నారు. ఆహార, పౌర సరఫరాల శాఖ అధికారుల ప్రకారం.. ఇప్పటికే సుమారు 46 వేల కొత్త రేషన్ కార్డులను ప్రింట్ చేశారు. వాటిని పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి సుమారు 2.25 లక్షల మంది కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే తొలి దశలో 46 వేల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. పెరంబదూర్‌లో జరిగిన బర్త్‌డే కార్యక్రమంలో సీఎం విజయ్ కొత్త రేషన్ కార్డులను డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు. సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తొలిసారి పుట్టిన రోజును సెలబ్రేట్ చేసుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ నిర్వహించేందుకు టీవీకే భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## ఘనంగా అయ్యప్పస్వామి దేవాలయ రజతోత్సవ వేడుకలు



**మెదక్ జిల్లా, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
"స్వామియే అయ్యప్ప... శరణం అయ్యప్ప" భక్తి గీతలతో కొయ్యగుట్ట ఆలయం మరోసారి మ్రోగింది. సోమవారం జరిగిన అయ్యప్పస్వామి దేవాలయ రజతోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి. మొదటి రోజు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపస్థాపన, శివానందలహరి పారాయణం నిర్వహించగా, సాయంత్రం మహాలింగార్చన, ప్రదోష పూజలు జరిగాయి. రెండవ రోజు భక్తిశ్రద్ధలతో హోమం, ధ్వజారోహణం నిర్వహించగా, వేదపండితులు సామవేద పారాయణం చేశారు. ఈ వేడుకలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరై, అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సేవకుడు వైద్య రాజు, బాధ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, అష్టకాల విద్యామనోహర్ శర్మ, ఆలయ పూజారి అశోక్, బాధ్యులు వీర్ కుమార్, రాగి చక్రపాణి, కొండ శ్రీనివాస్, గంగ లక్ష్మీపతి, రమేశ్, శ్రీకాంత్ రెడ్డి, యచం చిన్న రాజు, వెంకట్ నారాయణ, ప్రభు గౌడ్, పార్థివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్‌కు సన్మానం



ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత ను సన్మానిస్తున్న సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటిసారిగా ర్యాకల్దేవుపల్లి అంగన్వాడి సెంటర్ను సందర్శించిన అనితకు గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఐసిడిఎస్ సేవలు పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు ఎంతో అమూల్యమైనవి. మీ సేవలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకృష్ణ గౌడ్, కార్యదర్శి అశోక్, అంగన్వాడీ టీచర్ ఓదేశ్వరి, వార్డు సభ్యులు ఆయా పద్మ, సతీష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు..

- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల తరలింపు

**బెంగళూరు:జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. వారిని రిసార్ట్‌కు తరలించేందుకు సన్నద్ధమైంది జూన్ 18న కర్ణాటకలోని ఏడు శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఐదుగురు అభ్యర్థులైన బీకే హరిప్రసాద్, తిప్పనప్ప కామక్నూర్, పీవీ మోహన్, శివన్న బీఎస్, వినయ్ కార్తీక్ ప్రకాష్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. గోవిందరాజును జేడీ(ఎస్) నామినేట్ చేయగా లింగరాజ్ పాటిల్, రఘు ఆర్‌ను బీజేపీ బరిలోకి దింపింది. దీంతో ఏడు స్థానాలకుగాను ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా,




కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం 222 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి ప్రతి అభ్యర్థికి 28 ఓట్లు అవసరం. ప్రస్తుత సభ్యుల సంఖ్యా బలం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ నాలుగు, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకునే అవకాశమున్నది. అయితే ఏడవ స్థానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కార్తిక్ ప్రకాష్, జేడీ(ఎస్) అభ్యర్థి గోవిందరాజు మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. దీంతో క్రాస్ ఓటింగ్ కీలక అంశంగా మారనున్నది. మరోవైపు కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. క్రాస్ ఓటింగ్‌ను నివారించడం, ప్రత్యర్థి పార్టీల ఫిరాయింపు ఆరోపణలను తిప్పికొట్టేందుకు ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలించేందుకు సిద్ధమైంది. జూన్ 16 నుంచి జూన్ 18న పోలింగ్ జరిగే వరకు బెంగళూరుకు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండర్లా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాంగణంలోని టెర్రియా రిసార్ట్‌లో ఎమ్మెల్యేలను ఉంచనున్నారు. జూన్ 18న వారిని నేరుగా అసెంబ్లీకి తరలించి ఓటు వేయించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# పాకిస్థాన్‌లో కూలిన శిక్షణ విమానం..

- ఇద్దరు పైలట్లు మృతి

**ఇస్లామాబాద్:జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాకిస్థాన్ వైమానిక దళాని కి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్సులోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. రొటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారి తీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన




లెఫ్టినెంట్ తాహా అబ్బాస్ గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్ మృతుల పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీతో పాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు. వారం క్రితమే పాకిస్థాన్ ఆర్మీ ఏవియేషన్‌కు చెందిన ఎంఐ-17 హెలికాప్టర్.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ వద్ద సాంకేతిక లోపం వల్ల కూలిన విషయం తెలిసిందే. జూన్ 10వ తేదీన జరిగిన ఆ ఘటనలో 22 మంది సిబ్బంది మృతిచెందారు. ఆ ఘటన పట్ల కూడా దర్యాప్తునకు ఆదేశించారు. పాకిస్థాన్‌లో ఇటీవల ఆ దేశ సైన్యానికి చెందిన హెలికాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్‌లు కూలాయి.

## ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు నమ్మకం పెంచుకోవాలి

**- ఎంఈఓ రామయ్య**



**గన్నేరువరం, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** వేసవి సెలవులు ముగియడంతో మండల వ్యాప్తంగా పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యాయి. తొలి రోజు విద్యార్థులను ఉపాధ్యాయులు పుష్పాలతో స్వాగతించడంతో పాఠశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. పాఠశాలలు పచ్చడి తోరణాలు, పూలమాలతో అలంకరించగా, తరగతి గదులను చిన్నారులను ఆకట్టుకునేలా రంగురంగుల ఆటబొమ్మలతో తీర్చిదిద్దారు. ఎంఈఓ రామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు నమ్మకం పెంచుకోవాలని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. వేసవి సెలవుల అనంతరం బడి గంటలు మోగడంతో విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాఠశాలలకు తరలివచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఘన స్వాగతం



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభమైన సందర్భంగా నగరంలోని 42వ డివిజన్ భగత్‌నగర్ పోలీస్‌క్వార్టర్స్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విద్యార్థులకు బెలూన్లు, బొమ్మలు, స్వీట్లు అందించి గ్రీన్ కార్పెట్ పరిచి స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణను ముందుగానే శుభ్రపరిచి చిన్నారులకు ఆనందకర వాతావరణం కల్పించారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గతంలో స్మార్ట్ సిటీ నిధులతో పాఠశాలల్లో ఆధునిక తరగతి గదులు, డిజిటల్ క్లాసులు, తాగునీరు, డైనింగ్ హాళ్లు, మరుగుదొడ్ల వసతులు కల్పించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి, ఉపాధ్యాయులు సమర్థవంతంగా సేవలు అందించాలని కోరారు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడేలా ప్రభుత్వాలు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించడమే మా ధ్యేయమని డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు స్పష్టం చేశారు.

## ఘనంగా జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం




**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

: జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో అసోసియేషన్ ఆఫ్ సాతవాహన సర్జన్స్ (కాస్), వాసుదేవ్ హాస్పిటల్, అలయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రేకుర్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య అవగాహన కోసం వాక్‌థాన్, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల నాటడం, సీనియర్ సర్జన్లకు సన్మానం చేపట్టారు. కాస్ అధ్యక్షుడు డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యత వహించాలని, శస్త్రచికిత్స రంగంలో నాణ్యత, పరిశోధన, రోగి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డా. ఎలగందుల శ్రీనివాస్, డా. వి. మంగీలాల్, డా. సాయి ప్రసాద్, డా. అరుణ్ కటారి, డా. నరేంద్ర, డా. ప్రదీప్, డా. మహేందర్, డా. హరికృష్ణ, డా. శైలేంద్ర, డా. అనిల్, డా. సుధీర్, డా. రాజు, డా. జితేందర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ కంజర్ల మహేష్, ఇతరులు పాల్గొన్నారు. ఆరోగ్యం -- సేవ -- పర్యావరణ పరిరక్షణ లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## శాతవాహనలో ఎన్ఎస్ఎస్ సమీక్ష సమావేశం



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శాతవాహన విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. జాతీయ సేవా పథకం సమన్వయకర్త డా. ఇనుగాల మనోహర్ మాట్లాడుతూ వాలంటీర్ల సేవలను విస్తరించి సమాజ కార్యక్రమాలను పెంచాలని సూచించారు. తెలంగాణ హరిత దళం, కాలుష్య నియంత్రణ మండలి బాధ్యులు ప్రసన్నకుమార్ నాలుగు రంగుల చెత్తబుట్టల విధానం గ్రీన్, బ్లూ, రెడ్, బ్లాక్ అమలు చేయాలని సూచించారు. జిల్లా యువజన అధికారి తిరుపతి రెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డా. ఎన్వి శ్రీరంగప్రసాద్, డా. మనోహర్, డా. కంచు తిరుపతి, డా. విజయ్ కుమార్, డా. ప్రదీప్ రాజ్, డా. అనిల్ కుమార్, డా. భాగ్యలక్ష్మి, డా. వై. ప్రసాద్‌తో పాటు వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు. వాలంటీర్ల సేవలతో సమాజ అభివృద్ధి సాధ్యమని సమావేశంలో స్పష్టం చేశారు.

## అమావాస్య, ఎండలతో తగ్గిన హాజరు శాతం



**పాలకుర్తి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

వేసవి సెలవులు ముగియడంతో సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తిరిగి ప్రారంభమైనా అమావాస్య, ఎండల తీవ్రత కారణంగా విద్యార్థుల హాజరు శాతం గణనీయంగా తగ్గింది. ఉపాధ్యాయులు వందశాతం హాజరైనప్పటికీ విద్యార్థులు మాత్రం తక్కువ సంఖ్యలో వచ్చారు. బసంతనగర్ ప్రభుత్వ పాఠశాలలో 92 మందిలో 19 మంది, పాలకుర్తిలో 15 మందిలో 6 మంది, ఈశాల తక్కల్లపల్లిలో 45 మందిలో 7 మంది మాత్రమే హాజరయ్యారు. మండల వ్యాప్తంగా సగటున 12% హాజరు నమోదైనట్లు మండల విద్యాధికారి విమల తెలిపారు. మంగళవారం కూడా హాజరు తక్కువగా ఉండే అవకాశం ఉందని, బుధవారం నాటికి ఎండల ప్రభావం తగ్గితే విద్యార్థులు పూర్తిస్థాయిలో పాఠశాలకు వస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లలను బుజ్జగించి బడికి పంపాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. అమావాస్య, ఎండల ప్రభావంతో పాఠశాలలు బోసిపోయినట్టుగా కనిపించాయి.

## ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

49వ డివిజన్ కురుమవాడలోని రాంనగర్ ప్రభుత్వ హై స్కూల్‌లో బడి బాట, మన బడి--మన బాధ్యత కార్యక్రమం భాగంగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ చేశారు. డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మీ ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులను కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో పాఠశాలలో ఆరో ప్లాంట్, మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు భద్రయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, చంద్రకళ, శోభారాణి, రమాదేవి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, గాయత్రీ దేవి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు పెంపొందించడమే లక్ష్యమని కార్పొరేటర్ తెలిపారు.

## ప్రభుత్వ కళాశాల మైదానాన్ని రక్షించాలని బీజేపీ డిమాండ్



**హుజూరాబాద్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఇంటర్, డిగ్రీ కళాశాల మైదాన భూమిని కబ్జాల నుండి రక్షించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టి ఆర్డీవో జల కుమారి గారికి వినతిపత్రం అందజేశారు. వేలాది మంది విద్యార్థులు క్రీడా కార్యకలాపాల కోసం ఉపయోగిస్తున్న ఈ గ్రౌండ్‌పై ఇటీవల కొందరు వ్యక్తులు కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సెలవుల సమయంలో జేసీబీలతో భూమిని చదును చేయడం ఆందోళనకరమని పేర్కొన్నారు. మైదానాన్ని అధికారిక సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేయాలని, చుట్టూ శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని, కబ్జాకు ప్రయత్నించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని తూర్పాటి రాజు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ అధ్యక్షుడు గంగిశెట్టి రాజు, సబ్బని రమేష్, యాంసాని శశిధర్, నరాల రాజశేఖర్, తిప్పబతి రాజు, యాళ్ల సంజీవరెడ్డి, అంకటి వాసు, బోరగాల సారయ్య, కొడిమ్యాల పవన్, కొలిపాక వెంకటేష్, పడారి సుమన్, కొలుగూరి అనిల్, మోటపోతుల రాకేష్, క్యాస వెంకటేష్, డోరి ఐలయ్య, పర్థం విజయ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కళాశాల మైదాన రక్షణకు విద్యార్థుల ప్రయోజనాల కోసం బీజేపీ పోరాటం కొనసాగిస్తోంది.

## రోడ్లు, డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తాం

**- మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** నగరంలోని 36వ డివిజన్ మరుతీనగర్‌లో మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక పర్యటన నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ తోట అనిల్‌తో కలిసి పలు వీధుల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ప్రజలు తమ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ త్వరలోనే రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డివిజన్ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతల ప్రభాకర్, ధనపురి సాగర్, కొంపెల్లి సాగర్, హరీష్, రాకేష్, ప్రశాంత్, మణి, సాయి పటేల్, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మరుతీనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు త్వరలోనే పరిష్కారం కానున్నాయి.

## విలేజ్ లెవెల్ మినీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ




**మానకొండూర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లక్ష్మీపూర్ గ్రామంలో విలేజ్ లెవెల్ మినీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ప్రారంభంలో గ్రామానికి చెందిన సుంక సందీప్ మరణాన్ని స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాపాక ప్రవీణ్ క్రీడాకారులను అభినందిస్తూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని, అందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన బడి మహల్ టీంకు రూ. 1500 నగదు, ట్రోఫీని ఉపసర్పంచ్ ప్రవీణ్ అందించారు. రన్నరప్‌గా నిలిచిన అంబేద్కర్ టీంకు 4వ వార్డ్ మెంబర్ కొట్టే జోష్ణ-మల్లేష్ రూ. 1000 నగదు, ట్రోఫీని అందించారు. బెస్ట్ బ్యాట్స్‌మన్‌గా తుమ్మేటి అనిల్, బెస్ట్ బౌలర్‌గా రాపాక అఖిల్, బెస్ట్ కీపర్‌గా పిట్టల శ్రీనివాస్ ఎంపికై రూ. 600 నగదు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నగునూరి సంపత్, పాదం సందీప్, ఉప్పు రవీందర్, గ్రామస్తులు మేకల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగం అంజయ్య, గుంటి సతీష్, వీర్ల మహేష్, గుండేటి సంపత్, అమ్ముల కుమారస్వామి, వెంకటేష్, నారాయణ, అంజి, అనిల్, శ్రీనివాస్, సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు. క్రీడలతో గ్రామంలో ఉత్సాహం, ఐక్యత ఉట్టిపడింది.

# సమస్యలు ఏర్పడకుండా వర్షాకాలం ముందస్తు చర్యలు



**హుజురాబాద్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు మున్సిపల్ కమిషనర్ కిషన్‌తో కలిసి వర్షాకాలం ముందస్తు చర్యల భాగంగా పట్టణంలోని అవంతి బార్ పక్కన ఉన్న పెద్ద మోరిని పరిశీలించారు. జెసిబి సహాయంతో మోరి మరమ్మతు పనులు చేపట్టగా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. వర్షాకాలం సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు కొనసాగుతున్నాయి.

## కేజీబీవీ పాఠశాల వద్ద రైస్ మిల్‌కు అనుమతులు నిలిపివేయాలని డిమాండ్



**పాలకుర్తి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి ఆనుకొని నిర్మించబోయే మెగా రైస్ మిల్లుకు అనుమతులు ఇవ్వకూడదని మాజీ సర్పంచ్ రావుల శారద గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమలతకు వినతిపత్రం సమర్పించారు. స్థానికేతరులు రైస్ మిల్ నిర్మాణానికి దరఖాస్తు చేయడంతో గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పాఠశాల పక్కన మిల్ ఏర్పాటు చేస్తే వెలువడే విషవాయువులు, దుమ్ము, ధూళి, క్రిమికీటకాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, పాఠశాల మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల, గ్రామస్థుల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని అనుమతులు ఇవ్వకూడదని, ఒకవేళ అనుమతులు మంజూరు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ వినతి కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గొల్లపల్లి విష్ణు గౌడ్, నార సత్తయ్య, వైద్య నరేష్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామస్థుల ఆరోగ్య రక్షణ కోసం రైస్ మిల్ అనుమతులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

## పోలీసుల వేగవంతమైన చర్యతో మొబైల్ ఫోన్ రికవరీ




**గన్నేరువరం, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖాసింపేట్ గ్రామానికి చెందిన బద్ధం చొక్కా రెడ్డి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను గన్నేరువరం పోలీసులు గంటలోనే రికవరీ చేశారు. ఎస్ఐ జి. నరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ సాయి ప్రేమ్ సిఇఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను వెబ్‌సైట్‌లో నమోదు చేసి బ్లాక్ చేయగా, దొరికిన వ్యక్తి వివరాలు పోలీసులకు చేరాయి. సమాచారం ఆధారంగా ఫోన్‌ను స్వాధీనం చేసుకుని బాధితునికి అప్పగించారు. పోలీసుల వేగవంతమైన చర్యపై బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, “ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజా సంక్షేమం కోరే నాయకుడు. విద్యుత్, ఆర్థిక శాఖల ద్వారా రాష్ట్రానికి ఆయన చేస్తున్న సేవలు అమూల్యమైనవి. ఆయన ఆశయాలకు అనుగుణంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాం” అని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు భట్టి విక్రమార్క దీర్ఘాయుష్మంతుడై రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ప్రతినిధి సిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జమ్మికుంట మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు భారీ దాడి నిర్వహించి మూడు అక్రమ ఇసుక డంపులు, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మొత్తం 150 ట్రాక్టర్ల లోడుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ వాసాల సతీష్ ఆధ్వర్యంలో విలాసాగర్ గ్రామంలో జరిగిన ఈ దాడిలో ఒక డంప్‌లో 100 ట్రాక్టర్ల లోడులు, మరో రెండు డంప్‌లలో 50 ట్రాక్టర్ల లోడుల ఇసుక నిల్వలు గుర్తించారు. రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ట్రాక్టర్లను కూడా స్వాధీనం చేసి జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై ఎలాంటి రాయితీ ఉండదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేసి మైనింగ్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

## హిందూ సమాజ సామాజిక సద్భావన సదస్సును విజయవంతం చెయ్యాలని పిలుపు

**ఖానాపూర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఖానాపూర్ హిందూ సమాజ సామాజిక నేతల సమావేశం మంగళవారం ఉదయం 9.30 గంటలకు విద్యానగర్‌లోని వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో జరగనుంది. కన్వీనర్లు గంగారావు, కొత్తపల్లి సురేష్, వడాల ప్రభాకర్, బెల్లపు రాజన్న, దేవర్ల రాజు తెలిపారు. ఈ సమావేశంలో హిందూ సమాజం ఆధ్యాత్మిక, విద్య, సాంస్కృతిక, సామాజిక సేవ, ధార్మిక రంగాల్లో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. సీనియర్ పద్యాల సుధీర్ ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. కుల సంఘాల పెద్దలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమగ్ర సామూహిక కార్యాచరణను రూపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. సమాజ ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణపై చర్చించనున్న ఈ సమావేశానికి హిందూ బంధువులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థుల సందడితో పాఠశాల ప్రాంగణాలలో పండుగ వాతావరణం




**కరీంనగర్/నిర్మల్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వేసవి సెలవులు ముగియడంతో ఖానాపూర్ మండలంలో పాఠశాలలు అంగరంగ వైభవంగా పునఃప్రారంభమయ్యాయి. కేజీబీవీ, మోడల్ పాఠశాలలు, ప్రాథమిక-- ఉన్నత పాఠశాలల్లో స్వాగత తోరణాలు, బెలూన్లు, పూలమాలతో అలంకరించి విద్యార్థులను ఉపాధ్యాయులు ఘనంగా ఆహ్వానించారు. కొన్ని పాఠశాలలో సర్పంచులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఇక్బాల్‌పూర్ పాఠశాలలో మండల అభివృద్ధి అధికారి రాధా రాథోడ్ స్వయంగా విద్యార్థులకు పుష్పాలు, చాక్లెట్లు అందించి స్వాగతం పలికారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాసులు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ప్రయోగాలు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆమె సూచించారు. కరీంనగర్ ధన్గర్వాడి పి.ఎం. శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు పుష్పాలు, తిలకం, మిఠాయిలతో స్వాగతం పలికారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థుల సందడితో ప్రాంగణాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

## పోలీస్ ప్రజావాణికి 25 ఫిర్యాదులు

**ఫిర్యాదులపై పోలీసు అధికారులు తక్షణమే స్పందించాలి-ఎస్పీ సునిత రెడ్డి**



**వనపర్తి, జూన్15( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 25 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ సునిత రెడ్డికి ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 25 ఫిర్యాదులు రాగా అందులో 17 భూతగాదాల ఫిర్యాదులు, 8పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై మేయర్ ఆగ్రహం



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నగరపాలక సంస్థలో కొంతమంది ఉద్యోగులు విధులకు సమయానికి హాజరుకావడం లేదనే సమాచారంతో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు నిర్ణీత సమయానికి హాజరుకాకపోవడాన్ని గమనించి ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలో ఉన్న ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించడం విధిగా భావించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం తగదని మేయర్ సూచించారు. ఉద్యోగులు ఆలస్యంగా రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన హెచ్చరించారు. ఇకపై అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అనవసరంగా ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మేయర్ స్పష్టం చేశారు. ప్రజాసేవలో క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి ఉద్యోగి విధి అని ఆయన పేర్కొన్నారు. సమయపాలనలో నిర్లక్ష్యం చూపిన ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని మేయర్ హెచ్చరించారు.

## మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ నిర్వహణ



**గన్నేరువరం, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మైలారం గ్రామంలో మహిళా సమైక్య వీవో భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ భవనం ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఇది ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలిపెల్లి పోచమ్మ, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గుండా భారతమ్మ, వార్డు సభ్యులు మైసంపల్లి తిరుపతి, కోటి, నాయకులు ముత్యాల జగన్ రెడ్డి, ఓడ్నాల నరసయ్య, దుడ్డు మల్లేశం, గాలిపెల్లి శంకర్, విలాసాగరం రామచంద్రం, గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మహిళా సాధికారతకు కొత్త వేదికగా ఈ భవనం నిలవనుంది.

## అతి వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్తో మరో ప్రాణం బలి



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తీగల వంతెన సమీపంలోని జియో పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు ముత్యాల ధర్మారెడ్డి (65) మృతి చెందాడు. ఎల్కతుర్తి మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన ధర్మారెడ్డి రోడ్డు దాటుతుండగా బొమ్మకల్ వైపు నుంచి వేగంగా వచ్చిన ఆటో నంబరు టిఎస్02 యుడీ 8620 ఢీకొట్టింది. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని బంధువైన ముత్యాల రాజుకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతి వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ మరో ప్రాణాన్ని బలి తీసుకుంది.

## పాఠశాలలు ప్రారంభం -- హాజరు శాతం తక్కువ

**అమావాస్య సెంటిమెంట్ ప్రభావం**




**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలంలోని 10 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 3 ఉన్నత పాఠశాలలు వేసవి సెలవులు ముగిసి సోమవారం పునఃప్రారంభమయ్యాయి. మొత్తం 503 మంది విద్యార్థులు ఉండగా, మొదటి రోజు కేవలం 103 మంది మాత్రమే హాజరయ్యారు అని ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు. సోమవారం అమావాస్య కావడంతో తల్లిదండ్రులు సెంటిమెంట్ కారణంగా పిల్లలను పాఠశాలకు పంపలేదని అధికారులు పేర్కొన్నారు. మంగళవారం కూడా హాజరు అంతంత మాత్రమే ఉంటుందని, బుధవారం నుండి విద్యార్థులు పూర్తి స్థాయిలో హాజరయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు, అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నూతన అడ్మిషన్లు పెంచేందుకు ప్రజాప్రతినిధులు సహకారం



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతి రాంపూర్ సెక్టార్ పరిధిలోని లక్ష్మీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట--అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించిన కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణతో పాటు ఐసీడీఎస్ సిడిపిఓ కవిత మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. కొత్త ప్రీ-స్కూల్ కరికులమ్, మౌలిక సదుపాయాలు, యాక్టివిటీస్ ద్వారా పిల్లల్లో మేధోశక్తి, మంచి అలవాట్లు, సామాజిక గుణాలు పెంపొందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో 5+ సంవత్సరాల పిల్లలకు విద్యారంభ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ అరుణ, ప్రధానోపాధ్యాయుడు హరీష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆర్పీలు, ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్త అడ్మిషన్లు పెంచేందుకు ప్రజాప్రతినిధులు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## వృద్ధుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు




**పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రపంచ వృద్ధుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల, న్యాయవాది సత్యనారాయణ రెడ్డి, అశోక రెడ్డి, మహిపాల్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు రాజయ్య, తాసిల్దార్ శ్వేత, ఎస్సై చామంతి, రాఘవాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ న్యాయవాది తదితరులు హాజరయ్యారు. వృద్ధాశ్రమంలో ఉన్న గొర్రె కొమరమ్మ తన సమస్యలను న్యాయమూర్తికి వివరించగా, వెంటనే వినతిపత్రం స్వీకరించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. న్యాయ సేవా సంస్థ తరఫున తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తరువాత వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు న్యాయమూర్తి మరియు అతిథులు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వృద్ధుల సమస్యలకు తక్షణ పరిష్కారం కల్పించేందుకు న్యాయమూర్తి చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమైంది.

## భూకబ్జా ఆరోపణలపై కలెక్టర్‌కు ఫిర్యాదు




**పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఉదయ్‌నగర్‌కు చెందిన పెర్క శ్రవణ్‌కుమార్ కుటుంబం తమ వ్యవసాయ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. వారి కథనం ప్రకారం, రంగంపల్లి శివారులోని సర్వే నంబర్లు 66/2, 66/3, 67లలో 1.28 ఎకరాల భూమిని 1983లో కొనుగోలు చేసి సాగు చేస్తూ వస్తున్నారని తెలిపారు. అయితే సర్వే నంబర్ 66/2లోని 16 గుంటలు అక్రమంగా ఇతరుల పేర్లకు మారాయని, తాండ్ర సదానందం భూమి పేరుమార్పు చేస్తానని నమ్మబలికి సంతకాలు తీసుకొని, చివరికి తన పేరుతో పాటు మరొకరి పేర్లకు పట్టాలు చేయించుకున్నాడని ఆరోపించారు. ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడని, రాజకీయ ప్రభావం చూపుతున్నాడని బాధితులు వాపోయారు. రెండు--మూడు గుంటలు ఇస్తామని రాజీ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో తాండ్ర సదానందంపై చర్యలు తీసుకోవాలని, సీపీఐ పార్టీ ఆయనను సస్పెండ్ చేసి భవిష్యత్తులో పదవులు ఇవ్వకూడదని బాధితులు కలెక్టర్‌ను కోరారు. భూకబ్జా ఆరోపణలపై కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఘటన పెద్దపల్లిలో చర్చనీయాంశమైంది.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**-- కలెక్టర్ చిత్రా మిశ్రా**



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి, ఆర్డీవో షర్మిల, ఏవో సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల నుండి మొత్తం 256 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో గృహనిర్మాణ శాఖకు 142, నగరపాలక సంస్థకు 60 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ, విద్యా శాఖల అధికారులతో మొదటి విడత రివ్యూ సమావేశం నిర్వహించామని, బుధవారం రెండో విడత సమావేశానికి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు, దరఖాస్తులు, ఫైల్స్‌ను తక్షణమే క్లియర్ చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శాఖల వారీగా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయరాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

## వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**- న్యాయ సేవా సంస్థ**



**కరీంనగర్ రూరల్, జూన్ 15 (నీలగిరీ ఎక్స్‌ప్రెస్)**
ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వెలిచాల గ్రామ శివారులోని స్పందన వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శివకుమార్ అనుమతితో, కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె. రాణి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సభ్యులు, న్యాయవాదులు మాట్లాడుతూ వృద్ధులపై మానసిక, శారీరక వేధింపులను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవడం పిల్లల కనీస కర్తవ్యమని గుర్తు చేశారు. తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ--సంక్షేమ చట్టం, 2007'లో వృద్ధులకు భరణం పొందే హక్కు, మోసపూరిత రిజిస్ట్రేషన్లను రద్దు చేయించే అవకాశం ఉందని వివరించారు. జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ కౌన్సెలింగ్, లోక్ అదాలత్‌ల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా 15100 హెల్ప్‌లైన్ ద్వారా న్యాయ సహాయం పొందాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్, పారాలీగల్ వాలంటీర్లు, వృద్ధులు పాల్గొన్నారు. వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని న్యాయ సేవా సంస్థ స్పష్టం చేసింది.

## పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల భవిష్యత్తుకు తొలి అడుగుగా






**కరీంనగర్/పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం తొలి రోజు వీణవంక మండలంలోని మల్లన్నపల్లి ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించారు. గతంలో విద్యార్థులు లేక మూతబడిన ఈ పాఠశాలలో గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన, మండల విద్యాధికారి శోభారాణి, గ్రామస్తుల సహకారంతో 19 మంది విద్యార్థులను చేర్పించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి పాఠశాలను ప్రారంభించి, వెంటనే ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. విద్యార్థుల నమోదు కనీసం 10 శాతం పెంచాలని ఆయన సూచించారు. అదే రోజు పెద్దపల్లి జిల్లా అమర్‌నగర్ ఎంపీ యూపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పుష్పాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. విద్య ప్రతి చిన్నారి హక్కు, సమాజ పురోగతికి అక్షరాస్యతే పునాది అని మండల విద్యాధికారి సురేంద్రకుమార్ పేర్కొన్నారు. పాఠశాలల పునఃప్రారంభం విద్యార్థుల భవిష్యత్తు వైపు తొలి అడుగుగా నిలిచింది.

## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ఎస్ఎఫ్ఐ నిరసన




**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అమ్మకాల రూపంలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాకు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. పాఠశాలలో పుస్తకాలు, యూనిఫాం అమ్ముతున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అసంపెల్లి వినయ్ సాగర్, సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, కమిటీ సభ్యులు సన్నీ, మానస, సంజన, కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది.

## ప్రభుత్వ భూమిని రక్షించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని వినతి




**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సీతారాంపూర్ శివారులోని మేలకుంట చెరువు శిఖం ప్రభుత్వ భూమిని అక్రమ కబ్జాల నుండి రక్షించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, కమిటీ సభ్యులు కామెర బద్రినేతతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నెం. 71లోని 13 ఎకరాల 26 గుంటల భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు పత్రాలతో మున్సిపల్ అనుమతులు పొంది భవనాలు నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో సర్వేయర్లు ఇచ్చిన నివేదికలో 40 మందికిపైగా అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు స్పష్టమైనప్పటికీ, ఇంకా నిర్మాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెరువులు, నాలాలు కబ్జాకు గురవడంతో స్వల్ప వర్షానికే సూర్యనగర్ కాలనీ జలమయమవుతోందని, కరీంనగర్--జగిత్యాల రహదారి ట్రాఫిక్ స్తంభిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని రక్షించి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని కలెక్టర్‌ను ఫార్వర్డ్ బ్లాక్ నేతలు డిమాండ్ చేశారు.

## నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుధాం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




**గంగాధర, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: చొప్పదండి నియోజకవర్గాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం వెంకటయ్యపల్లి ఎల్కే గార్డెన్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న వడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ప్రయాణం, గృహ జ్యోతి క్రింద ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చొప్పదండి మండలానికి ఇంటిగ్రేటెడ్ కళాశాల, రామడుగుకు ట్రైనింగ్ సెంటర్, గంగాధరకు డిగ్రీ కళాశాల, బోయిన్పల్లికి మినీ స్టేడియం, కొడిమ్యాలకు పబ్లిక్ స్కూల్, కొండగట్టు దేవాలయానికి 35 కోట్లు, నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేయించానని వివరించారు. నారాయణపూర్ కుడికాలువ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి బిఆర్ఎస్ కుట్రలు చేస్తున్నా, దానిని పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ వద్లూరి సరిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు.

# ఘనంగా చిత్రకళాకారుల ఆత్మీయ సమ్మేళనం



**ఖానాపూర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో చిత్రకళాకారుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కళాకారులు పెద్ద సంఖ్యలో హాజరై చిత్రకళ అభివృద్ధి, కళాకారుల సంక్షేమం, ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.జిల్లా చిత్రకళాకారుల సంఘం అధ్యక్షుడు గుగ్గిల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ చిత్రకళా రంగానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని, కళాకారుల సంక్షేమం కోసం పథకాలు అమలు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కళాకారుల ఐక్యతను బలోపేతం చేస్తూ కళాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు కళాకారులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి సమస్యల పరిష్కారానికి సంఘం ఆధ్వర్యంలో కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు సూరి, ప్రధాన కార్యదర్శి రమణ, ఉపాధ్యక్షులు రాజేష్, అమర్, లక్ష్మణ్, క్యాషియర్ లక్ష్మణ్, సహా కార్యదర్శి పద్మ ఆర్ట్స్, కార్యదర్శులు సురి, సాయి గణేష్, ప్రచార కార్యదర్శి సుధాకర్ సుధా ఆర్ట్స్, పట్టణ అధ్యక్షుడు రవి ఆర్ట్స్‌తో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు చిత్రకళాకారులు పాల్గొన్నారు.కళాకారుల సంక్షేమం, కళాభివృద్ధి కోసం సమిష్టి కృషి అవసరమని సమ్మేళనం స్పష్టం చేసింది.

# ప్రజారోగ్యం, విద్య, చిన్నారుల సంక్షేమంపై దృష్టి

**-- కలెక్టర్ హైమావతి**




**సిద్దిపేట, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లాలో ప్రజారోగ్యం, విద్యాభివృద్ధి, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ హైమావతి తెలిపారు. సోమవారం పల్స్ పోలియో సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ నెల 28, 29 తేదీల్లో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా నివారణకు ఫాగింగ్, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం మర్కుక్ మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి, 420 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభమైందని, శాశ్వత భవన నిర్మాణానికి రూ.16.62 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన దత్తత కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఒక విదేశీ దంపతులకు 18 నెలల బాలికను, ఇద్దరు స్వదేశీ దంపతులకు ఇద్దరు చిన్నారులను అధికారికంగా దత్తత అందజేశారు. పిల్లలకు మంచి విద్య అందించాలని, దత్తత ప్రక్రియను అధికారిక మార్గంలోనే చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్, విద్యాశాఖ అధికారి వరగంటి శాస్త్రి, సంక్షేమ అధికారి శారద, బాలల పరిరక్షణ అధికారి రాము, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజారోగ్యం, విద్య, చిన్నారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ హైమావతి స్పష్టం చేశారు.

# ఆర్యవైశ్య సేవాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా యామకంపై అభినందనలు

**వనపర్తి,జూన్ 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**



ఆర్‌సి జ్యువెలరీ అధినేత కలకొండ రమేష్ చంద్ర ఇటీవల ఆర్యవైశ్య సేవాసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, ఉంగ్లం తిరుమల్ ఆయన నివాసంలో కలిసి అభినందించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ చంద్ర మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి సమాజ సేవలో విశేష పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్ ఆవిష్కరణ




**పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏఐసీసీ, టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ టాలెంట్ హంట్ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోమవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ద్వారా రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ఆయన తెలిపారు. స్పోక్స్‌పర్సన్, రీసెర్చ్ కోఆర్డినేటర్, పబ్లిసిటీ కోఆర్డినేటర్ వంటి విభాగాలకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ నేషనల్ టాలెంట్ హంట్ కోఆర్డినేటర్ కమ్మగోని చౌదరి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ నేషనల్ టాలెంట్ హంట్‌ను ప్రారంభించింది.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**కరీంనగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు సుడా చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విక్రమార్క ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని, ఇప్పుడు ఉప ముఖ్యమంత్రిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మిరాజ్ బత్తిని చంద్రా గౌడ్, మిర్యాల శ్రీధర్ రెడ్డి, లావుడ్య రంగ జ్యోతి రెడ్డి, మాలోత్ మహాలక్ష్మి, షబానా, అస్తాపురం తిరుమల, అష్రఫ్ ఖురేషి, ముల్కల కవిత, యనుమల మంజుల, ఎండి నదీమ్, గుమ్మడి రాజ్ కుమార్, అనిల్, ఇమ్రాన్, పూసాల నారాయణ స్వామి, ఎండి షహన్న, ఎండి అనిఫ్ తదితరులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు కరీంనగర్‌లో ఉత్సాహంగా జరిగాయి.

# ప్రతి చిన్నారి ప్రభుత్వ బడిలోకి




**తలకొండపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామ సర్పంచ్ వడ్త్యావత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. తాళ్లకుంట తండాలో ఆయన ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి తల్లిదండ్రులకు పిల్లలను చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు వంటి సదుపాయాలు అందిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మురమ్మ, అంగన్‌వాడీ టీచర్ దేవీ, ప్రధానోపాధ్యాయురాలు రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి



**సిద్దిపేట, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి ప్రజల నుండి వచ్చిన 150 అర్జీలను స్వీకరించారు. వీటిని సంబంధిత శాఖలకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి అధికారులు రాకేష్, శృతి ప్రజావాణి కార్యక్రమం అమలును పరిశీలించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి బాధితులకు సత్వర న్యాయం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

### బీఎడ్ కళాశాల గుర్తింపు
# రద్దు చేయాలని డిమాండ్



**పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న క్రీసెంట్ బీఎడ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.అనుమతిమేరకు పట్టణంలోనే కొనసాగాల్సిన కళాశాలను వేరే చోటుకు మార్చి, తిరిగి పెద్దపల్లిలోని క్రీసెంట్ పాఠశాల ప్రాంగణంలోకి తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. కళాశాలలో అవసరమైన ల్యాబ్‌లు, గ్రంథాలయం, విద్యా వాతావరణం లేకపోవడంతో పాటు తరగతులు సక్రమంగా నిర్వహించడం లేదని తెలిపారు.నకిలీ హాజరు రికార్డులు, పరీక్షలకు హాజరు లేకుండానే అనుమతులు, టీచింగ్ ప్రాక్టీస్, ప్రాక్టికల్స్, డిసర్టేషన్ కార్యక్రమాల్లో అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు సమగ్ర విచారణ జరిపి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.క్రీసెంట్ బీఎడ్ కళాశాలపై ఆరోపణలు పెద్దపల్లిలో చర్చనీయాంశమయ్యాయి.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పెద్దపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూలపల్లి మండలంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం అన్నదానం కార్యక్రమం భాగంగా కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బండి శ్రావణ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని పండ్లు, ప్రసాదం పంపిణీ చేసి దేవాలయం ఎదురుగా మొక్కను నాటారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి, గొట్టేముక్కుల సురేష్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం, ప్రత్యేక పూజలతో దేవాలయం భక్తుల సందడితో కళకళలాడింది.

# ఘనంగా కుంగ్‌ఫూ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**వెల్దండ, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో సోమవారం చైనీస్ లీ షావోలిన్ కుంగ్‌ఫూ మరియు లియోపార్డ్ షావోలిన్ కుంగ్‌ఫూ అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, లియోపార్డ్ షావోలిన్ కుంగ్‌ఫూ అధ్యక్షుడు ఎన్నం శ్రీనివాస్, గ్రాండ్ మాస్టర్ తాడేం రవి కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీధర్ హాజరై ప్రారంభించారు.అతిథులు మాట్లాడుతూ, "మార్షల్



ఆర్ట్స్ శిక్షణ వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఏకాగ్రత, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెరుగుతాయి. ముఖ్యంగా బాలబాలికలకు ఇది ఎంతో ఉపయోగకరం. ప్రతి విద్యార్థి ఈ కళలను అభ్యసించాలి" అని సూచించారు.బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ కోచ్ బిట్టి చంద్రశేఖర్, ప్రవీణ్, సుధాకర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం యువజన సమ్మేళనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఈనెల 16, 17 తేదీలలో జరగనున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర స్థాయి యువజన సమ్మేళనం విజయవంతం కావాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, శాఖ కార్యదర్శులు సిహెచ్ సత్యం, కే. గిరికాంత్, పార్టీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు. సమ్మేళనం విజయవంతం కావడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.


# పారిశుద్ధ్యంపై ఆకస్మిక తనిఖీలు చేసిన చైర్మన్ బసవేశ్వర్



**షాద్‌నగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వర్షాకాలంలో పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ అధికారులకు, పారిశుద్ధ్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం తెల్లవారు జామున 4:30 గంటలకే ఆయన స్వయంగా రంగంలోకి దిగుతూ ఫరూక్‌నగర్, షాద్‌నగర్ పరిధిలోని పలు కాలనీలను సందర్శించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.వర్షాకాలం నేపథ్యంలో మురుగునీటి పారుదల సక్రమంగా జరిగేలా చూడాలని, డ్రైనేజీల్లో ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలని పరిశుద్ధ కార్మికులకు సూచించారు. ఈ వర్షాకాలం మొత్తం పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన ఆదేశించారు.పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇతర అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.కీర్తి వెంచర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి త్వరలోనే పూర్తిస్థాయి పనులు చేపడతామని చైర్మన్ బసవేశ్వర్ తెలిపారు. తెల్లవారుజామున నిర్వహించిన ఆకస్మిక తనిఖీల సందర్భంగా ఆయన పరిశుద్ధ కార్మికులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని పేర్కొన్నారు.

# షాద్‌నగర్‌లో ఆర్టీసీ రిటైర్డ్ మెకానిక్ జక్కుల నాగరాజు కన్నుమూత

**-నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**



**షాద్‌నగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రిటైర్డ్ ఆర్టీసీ మెకానిక్, బీసీ జనసేన జాతీయ నియోజకవర్గ అధ్యక్షురాలు జక్కుల జలజ భర్త జక్కుల నాగరాజు సోమవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానిక ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది.నాగరాజు ఆర్టీసీలో మెకానిక్‌గా విధులు నిర్వహిస్తూ షాద్‌నగర్ డిపోలో ఎన్నో సంవత్సరాలు సేవలందించారు. విధి నిర్వహణలో నిబద్ధత, సహోద్యోగులతో సత్సంబంధాల ద్వారా మంచి గుర్తింపు పొందారు. కొంతకాలం క్రితమే ఉద్యోగ విరమణ పొందారు.నాగరాజు పార్థివదేహాన్ని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్నేహితులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.బీసీ జనసేన నాయకురాలు జక్కుల జలజను పలువురు పరామర్శించి తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో కీలక ముందడుగు



**షాద్‌నగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం అయిన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం వేగవంతమైంది. తాగునీటి, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే ఈ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాష్ట్ర నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్తో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆదిత్యనాథ్ దాస్ మాట్లాడుతూ, రిజర్వాయర్ నిర్మాణంలో భూసేకరణ అత్యంత కీలకమని, తక్షణమే ప్రక్రియను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్నందున ప్రత్యేక జీవో అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్‌తో స్వయంగా మాట్లాడి భూసేకరణను వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, “షాద్‌నగర్ ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేస్తాం” అని తెలిపారు.ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ టి. కర్ణాకర్, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ పాల్గొన్నారు.

# అమావాస్య ఎఫెక్ట్.. వెలవెలబోయిన పాఠశాలలు



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వేసవి సెలవులు ముగియడంతో సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. మండల అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ పాఠశాలలో 4 విద్యార్థులు పాఠశాలకు వచ్చారు. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న (బుధవారం), 19న (శుక్రవారం) ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం





**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యాధికారి పాండు పిలుపునిచ్చారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంఈవో ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ జైరామ్ విజయ్ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పాఠశాలల్లో తరగతి గదులు, ఆవరణ, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, పరిశుభ్రతపై అవగాహనతో పాటు నైతిక విలువలను పెంపొందించాలని సూచించారు. ఎంఈవో పాండు మాట్లాడుతూ.. నూతన విద్యా సంవత్సరానికి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు చేరాయని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రతిరోజూ ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదును నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, పద్మ మరియు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని నిర్లక్ష్యంతో విద్యార్థికి విద్యుత్ షాక్

**–బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ**



**దేవరకొండ జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లి మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలు పునః ప్రారంభం సందర్భంగా మామిడి తోరణాలు కట్టమని పాఠశాల పక్కన ఆడుకుంటున్న విద్యార్థిని పిలిచిన ఉపాధ్యాయుడు నిర్లక్ష్యం వల్ల నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన రామ్ చరణ్ కు విద్యుత్ షాక్ కి గురి కావడం జరిగింది అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని సంజీవ ఆసుపత్రిలో విద్యుత్ షాక్ తో చికిత్స పొందుతున్న రామ్ చరణ్ బిఆర్ఎస్వీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. రామ్ చరణ్ కి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుని, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థికి విద్యుత్ షాక్ రావడం జరిగింది అని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో పని చేయించ వద్దు అని ఆయన అన్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించక పోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్వీ నాయకులు జమీర్ బాబా,అనిల్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా కడమంచి సహదేవుడు

**--శుభాకాంక్షలు తెలిపిన బేడ బుడగ జంగం హక్కుల సాధన సమితి**



**హైదరాబాద్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, జాతి ముద్దుబిడ్డ, బుడగ జంగాల ఆశాజ్యోతి, మృదు స్వభావి, క్రింద స్థాయి నుంచి ఎదిగిన నాయకుడు, అందరితో కలిసిపోయే మనస్తత్వం కలిగిన వ్యక్తి శ్రీ కడమంచి సహదేవుడు గారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధికార పార్టీలో ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా రాష్ట్రస్థాయిలో కీలకమైన పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా బేడ బుడగ జంగం హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్రం తరపున ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. సమితి నాయకులు మాట్లాడుతూ, “మిత్రుడు సహదేవుడు గారు ఇంకా అత్యున్నత స్థాయికి ఎదగాలని, రాబోయే కాలంలో అసెంబ్లీ, పార్లమెంట్ లేదా రాజ్యసభలో అడుగుపెట్టాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నాము” అని పేర్కొన్నారు.ఈ రోజు లకిడికాపూల్‌లోని ఆయన చాంబర్ ఆఫీస్‌లో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గగనం వెంకటస్వామి, గ్రేటర్ ప్రెసిడెంట్ గగనం దుర్గాప్రసాద్, సిరిగిరి రాజశేఖర్, మహిళా నాయకురాలు గగనం అలివేలు పాల్గొన్నారు.

# గంగన్నగూడలో హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభం



**షాద్‌నగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గంగన్నగూడ గ్రామ ప్రజల దశాబ్దాల నాటి కల నెరవేరింది. రూ.1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జిను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. గంగన్నగూడ నుంచి అనేక గ్రామాలకు రాకపోకలు సులభతరం కావడంతో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే పనిని పూర్తి చేశామని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ విక్రమ్ రెడ్డి, పీ.ఏ.సి.ఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, “గ్రామ ప్రజల దశాబ్దాల కల నేడు సాకారం అయింది. ఈ అభివృద్ధి పనికి కృషి చేసిన ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు” అని తెలిపారు.

# శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ శంకుస్థాపన



**మర్రిగూడ, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలోని గ్రామంలో శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి నూతన దేవాలయ నిర్మాణం కోసం శంకుస్థాపన మహోత్సవం నిర్వహించబడుతోంది. గుమ్మకొండ రజిత మధుసూదన్ రెడ్డి సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ మహోత్సవం జూన్ 17, బుధవారం ఉదయం 9 గంటల 36 నిమిషాలకు పునర్వసు నక్షత్ర యుక్త కర్కాటక లగ్నంలో ఘనంగా జరగనుంది. భక్తులందరూ ఈ శుభకార్యక్రమంలో పాల్గొని తమ శక్తి కొలది ధనరూపంలో, వస్తురూపంలో, శ్రమరూపంలో సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. "శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలంటే ఈ మహోత్సవంలో పాల్గొనడం ప్రతి భక్తుని భాగ్యం" అని నిర్వాహకులు పేర్కొన్నారు.

# ఐదో రోజుకు చేరిన తాపీ మేస్త్రీల బంద్

**కూలి రేట్లు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్**



**మర్రిగూడ, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలో తాపీ మేస్త్రీలు చేపట్టిన బంద్ నిరసనలు సోమవారం ఐదు రోజులకు చేరాయి. పెరిగిన జీవన వ్యయానికి అనుగుణంగా తమ కూలీ రేట్లు పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సమావేశమైన తాపీ మేస్త్రీలు మాట్లాడుతూ, "ఎండనక వాననక కష్టపడి పని చేస్తున్నప్పటికీ ప్రస్తుతం లభిస్తున్న కూలీతో కుటుంబ పోషణ భారంగా మారింది" అని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్, గ్యాస్, రవాణా ఖర్చులు విపరీతంగా పెరిగినా కూలీ రేట్లు పెరగకపోవడంతో జీవనోపాధి కష్టమైందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కూలీ రేట్లను అధికారికంగా పెంచాలని వారు డిమాండ్ చేశారు. "మా సమస్యలు పరిష్కరించకపోతే బంద్ నిరసనలు మరింత ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, యాదగిరి, జంగయ్య, రాములు, రాంబాబు, శంకర్, లింగయ్య, భాస్కర్, సత్తయ్య, ప్రకాష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 'పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత'

**- సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్**

**- ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్**

**- మేడిగడ్డ తాండలో బ్లీచింగ్ చల్లించిన సర్పంచ్, ఉప సర్పంచ్**




**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేడిగడ్డ తండా సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్, ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్ లు సూచించారు. వర్షాల ప్రభావం వల్ల గ్రామంలో మురికినీరు చేరి రోగాల బారినపడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా సోమవారం మేడిగడ్డ తండాలో బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు సర్పంచ్, ఉపసర్పంచ్ తెలిపారు. అదేవిధంగా మంచినీటి సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనారోగ్యం బారినపడకుండా, కలుషిత నీరు తాగకూడదని తెలియజేస్తూ, శుద్ధమైన మంచినీటిని అందజేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి వార్డు సభ్యులు సితి భాస్కర్, సిబ్బంది శాంతి, ధోలి గ్రామస్తులు రఘు, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామానికి టి.పి.ఎస్ పాఠశాల మంజూరు

**గ్రామంలో సంబరాలలో పాల్గొన్న విద్యా కమిషన్ సభ్యుడు డా. చారకొండ వెంకటేష్**



**తలకొండపల్లి, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వెల్జాల్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టి.పి.ఎస్) మంజూరు చేసింది. ఈ నిర్ణయంతో గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. విద్యా కమిషన్ సభ్యుడు డా. చారకొండ వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్న ఘన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ, "పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో వెల్జాల్ గ్రామానికి టి.పి.ఎస్ మంజూరు కావడం పరిసర ప్రాంతాల విద్యార్థులకు కూడా మెరుగైన అవకాశాలు కల్పిస్తుంది" అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా కోరుకున్న విద్యాసంస్థ ఇప్పుడు గ్రామానికి రావడం సంతోషకరమని, విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 500కు పైగా మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థినులను, ప్రధానోపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించి మెమెంటోలు, నగదు బహుమతులు అందజేశారు. గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి--విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, ఎంఈఓ చాప్లా నాయక్, ప్రధానోపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష

**షాద్‌నగర్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియో, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం (చీణణ), హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వంటి కీలక ఆరోగ్య కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్ర రెడ్డి మాట్లాడుతూ, స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను జూన్ 1 నుంచి 15 వరకు సన్నాహక దశగా, జూన్ 16 నుంచి జూలై 31 వరకు అమలు దశగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సులభంగా అందుబాటులో ఉండేలా అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. జూన్ 28న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జూలై 13న జరగనున్న జాతీయ




నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1--19 సంవత్సరాల పిల్లలకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొదటి విడతలో మాత్రలు తీసుకోలేని పిల్లలకు జూలై 20న మాప్-అప్ కార్యక్రమం ద్వారా తిరిగి మాత్రలు అందజేయనున్నట్లు వివరించారు. అలాగే 14--15 సంవత్సరాల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తగిన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా--శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'సర్'పై అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటర్ల జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (సర్)పై క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కడ్తాల్ మండలం మైసిగండిలోని ఓ ఫంక్షన్ హాల్లో బూత్ లెవల్ ఏజెంట్లకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, కార్యవర్గ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించే చర్యలు అంగీకరించబోమన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజల తరఫున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సర్ ప్రక్రియను పర్యవేక్షిస్తుందని, ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తుందన్నారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగించకుండా ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నర్సింహా, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్, డోకూరు ప్రభాకర్ రెడ్డి, తెల్గమల్ల జగన్, నాయకులు నర్సింహా రెడ్డి, ప్రేమ జవహర్ లాల్, హీరా సింగ్ నాయక్, వినోద్ నాయక్, రాజేందర్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ప్రవీణ్ గౌడ్, తులసి రాం నాయక్, శివ, నర్సింహా, క్యామా రాజేష్, అలీమ్, ఫరీద్, నాజర్, దేవరశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం రెండు జీవితాలలో వెలుగు నింపుతుంది...

**- క్లబ్ జిల్లా చైర్మన్ చంద్రశేఖర్**




**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేత్రదానం రెండు జీవితాలలో వెలుగు నింపుతుందని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ ఎం చంద్రశేఖర్ తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు రామ్ రెడ్డి లయన్స్ ఐ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని రామ్ రెడ్డి లయన్ విజన్ సెంటర్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు నేత్రదానం చేయడం వల్ల మరో ఇద్దరికి దృష్టి భాగ్యం కల్పించిన వారు అవుతారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వృద్ధులకు కంటి చూపు మందగించిన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని అన్నారు. నేత్రదానంపై లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో అవగాహన శిబిరాలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 35 మందిని ఐఓఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు తరలించినట్లు క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాషా తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ బి యాదయ్య, మధుసూదన్ రెడ్డి ఆస్పత్రి సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను సోమవారం కడ్తాల్ మండలం మైసిగండిలో టీపీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భట్టి విక్రమార్క ప్రజల సంక్షేమం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు సభవత్ బిచ్య నాయక్, డోకూరు ప్రభాకర్ రెడ్డి, తెల్గమల్ల జగన్, నాయకులు నర్సింహా రెడ్డి, ప్రేమ జవహర్ లాల్, హీరా సింగ్ నాయక్, వినోద్ నాయక్, రాజేందర్, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్, ప్రవీణ్ గౌడ్, తులసి రాం నాయక్, శివ, నర్సింహా, క్యామా రాజేష్, అలీమ్, ఫరీద్, నాజర్, దేవరశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు దోపిడీని అరికట్టాలి



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య సోమవారం ఎంఈవో పాండు ను కోరారు. ఈమేరకు ఎం.ఆర్.సీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్న జంగయ్య మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య కూడా క్రమంగా తగ్గుముఖం పడుతోందని, నాణ్యమైన విద్య అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఆర్థిక భారం మోపుతున్నాయని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రవేట్ పాఠశాలలో ఉచితంగా చదువుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ కోటేశ్వరరావు, ఎంపీడీవో జైరామ్ విజయ్ లను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భీమయ్య, ఉపాధ్యక్షుడు వస్పుల సురేష్, సభ్యులు రమేష్, యాదవ్, శివ, మల్లేష్, అప్సర్ తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కౌన్సిలర్ పాపిశెట్టి రాము



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆమనగల్లు మండలం చింతలపల్లి గ్రామానికీ చెందిన కొప్పు యాదమ్మ, వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి జంగమ్మ, దొబ్బల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము సోమవారం మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు వేరువేరుగా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. తనవంతు సహాయంగా ఆయా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడకండి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట శ్రీను నాయక్, కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అరుదైన అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రతి 30 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ అమావాస్య ప్రత్యేకతను గుర్తిస్తూ, ఎలిగేడు మండల కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆర్యవైశ్య సంఘం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో రుద్రాభిషేకం, పాలాభిషేకం ఘనంగా నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు కేశెట్టి రమాదేవి, పద్మలత, శోభారాణి, విజయలక్ష్మి, మంజుల, ఆలయ అర్చకులు నాగేంద్ర, భక్తులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం తేవాలి

**రైట్ టు ఇన్ఫర్మేషన్ ఆక్టివిస్ట్ సొసైటీ (ఆర్టిఐఏఎస్)-రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్**

**దేవరకొండ జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న ప్రైవేట్ పాఠశాలల ఫీజులను అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణమే “ఫీజుల నియంత్రణ చట్టం” తీసుకురావాలని ఆర్టిఐఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా,, కొర్ర. కిషన్ నాయక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా వ్యాపారమే పరమావధిగా సాగుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల ధనదాహానికి సామాన్య, మధ్యతరగతి తల్లిదండ్రులు బలైపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా,, కొర్ర. కిషన్ నాయక్ మాట్లాడుతూ... ఫీజుల పేరుతో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయని



డా,, కొర్ర. కిషన్ నాయక్
RTIAS రాష్ట్ర అధ్యక్షులు
ఫోన్ నెం 9885122005

మండిపడ్డారు. విద్యా ప్రమాణాలను పెంచడం పక్కన పెట్టి, కేవలం లాభార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని విమర్శించారు.
ప్రభుత్వ అనుమతులు లేకుండా, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల ప్రాంగణాల్లోనే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, టై, బెల్ట్, మరియు యూనిఫామ్‌లను విక్రయిస్తూ ప్రైవేట్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపుతున్నాయని మండిపడ్డారు. బయట మార్కెట్ కంటే రెట్టింపు ధరలకు ఈ వస్తువులను పాఠశాలల్లోనే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం అన్యాయం అని అన్నారు. కళ్ళ ముందే ఇంతటి దోపిడీ జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.
ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను క్రమబద్ధీకరించడానికి తక్షణమే ఒక బలమైన ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.
నిబంధనలు ఉల్లంఘించి స్కూల్ క్యాంపస్‌లలో పుస్తకాలు, యూనిఫామ్‌లు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి.
ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను, నిబంధనలను పారదర్శకంగా బోర్డులపై ప్రదర్శించేలా చూడాలి.
సామాన్యుడికి విద్యను దూరం చేస్తున్న ఇటువంటి వ్యాపార ధోరణిపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, తనిఖీలు చేపట్టాలని సూచించారు.

# పోలీస్ స్టేషన్ కోసం భూ సర్వే



భూ సర్వే పై రైతులతో మాట్లాడుతున్న తహసిల్దార్

**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలిగేడు మండల తహసిల్దార్ యాకన్న సోమవారం పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం భూ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలిగేడు గ్రామ శివారులోని 183 సర్వే నెంబర్‌లో 15 ఎకరాల పైచీలకు ప్రభుత్వ భూమి ఉందని తెలిపారు. అందులో కొంతభాగం రైతులకు అసైన్డ్ పట్టాలుగా, కొంత రోడ్డు, ఎస్సారెస్పీ కెనాల్‌కు కేటాయించబడిందని, మిగిలిన భూమి ఎంత ఉందో తేల్చేందుకు సర్వే ప్రారంభించామని చెప్పారు. రైతులు తమకు ఇచ్చిన అసైన్డ్ పట్టా మేరకు సాగు చేసుకోవాలని, అదనంగా ఉన్న భూమిని స్వచ్ఛందంగా వదులుకోవాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుకర్, ఆర్ఐ జయలక్ష్మి, సర్పంచ్ ప్రవీణ్, ఉపసర్పంచ్ ముంజం నరేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు హెచ్చరిక**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు

**ఎలిగేడు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పాత కేసులను పరిశీలించి, అవసరమైతే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంటుందని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత గంజాయి, పేకాటకు బానిస కాకూడదని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వ్యవసాయ కూలీలు, విద్యార్థులను పరిమితికి మించి ఆటోల్లో తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్సై మధుకర్, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో గంప వెంకటేష్



**ఆమనగల్లు, జూన్ 15 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆధ్యాత్మిక చింతనతో ప్రతి మానవుడికి మానసిక ప్రశాంతత లభిస్తుందని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల వల్ల దైవబలం, సమాజంలో ఐక్యత భావం పెరిగి సామాజిక సామరస్యం పెంపొందుతుందని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. కడ్తాల్ పట్టణంలోని హనుమాన్ ఘాట్ ( గద్ద రాళ్ల గుండు) వద్ద ఆకుల సంతోష్ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ ఈ కార్యక్రమానికి ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రోచ్ఛరణల మధ్య పండితులతో ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సామూహికంగా ప్రతి ఒక్కరూ సత్యనారాయణ స్వామి వ్రతాలు చేయడం వల్ల కుటుంబంలో శాంతి సంతోషాలు వెల్లువిరుస్తాయని కష్టాలు తొలగిపోతాయన్నారు. అందరూ కలిసి ఈ వ్రతాలు చేయడం వల్ల సమాజంలో ఐక్యత భక్తి భావం పెరుగుతుందని ప్రధాన విశ్వాసం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సింగల్ విండో వైస్ చైర్మన్ దో నాదుల సత్యం, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్ ఎనుముల రమేష్, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గూడూరు జంగారెడ్డి, సభ్యులు రమేష్ గౌడ్, యాదయ్య, కడ్తాల్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బి రామకృష్ణ గుప్తా, ఆర్యవైశ్య సంఘం యువజన అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా, గౌరవ అధ్యక్షుడు గంప రాములు గుప్తా, వార్డు మెంబర్ కొప్పు కృష్ణ, గూడూరు గోపాల్ రెడ్డి, అమృతం పాండు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంబాలపల్లి అంజి, శేఖర్, మల్లేష్, తిరుమల్ గౌడ్, గుద్దేటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు విత్తనాలు అందించాలి



**నిడమానూరు, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులను నకిలీ విత్తనాల నుండి కాపాడి, సకాలంలో విత్తనాలను అందుబాటులో ఉంచి ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన రైతు సంఘం మండల మహాసభలో వారు మాట్లాడుతూ, “వ్యవసాయం రైతులు బాగుంటేనే దేశం బాగుంటుంది. నల్ల చట్టాల వల్ల రైతాంగం నష్టపోకుండా ఐక్యంగా ఉద్యమించాలి” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నడ్డి నాగరాజు, కార్యదర్శిగా నల్లబోతు సోమయ్య, ఉపాధ్యక్షులుగా పాలోజు సుదర్శన్, ఖమ్మంపాటి కోటేష్, సహాయ కార్యదర్శులుగా శ్యామల రాజేష్, కొండేటి సామంతు బాధ్యతలు స్వీకరించారు. ఈ సమావేశంలో మల్లికంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్, కుంచాం శేఖర్, ముత్యాల కేశవులు, ఇంజమూరి పుల్లయ్య, బండారి రామస్వామి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఆర్టీవోకు వినతిపత్రం



**నాగర్‌కర్నూల్, జూన్ 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సితారాల ఆధ్వర్యంలో ఆర్టీవో ఇర్ఫాన్ అహ్మద్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అరవింద్ చారి మాట్లాడుతూ, “ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదు. ముఖ్యంగా విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులు, ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఉండాలి” అని అన్నారు. శ్రీవిద్య గౌడ్ సితారాల మాట్లాడుతూ, “భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి పౌరునికి సురక్షిత జీవన హక్కు ఉంది. సురక్షిత ప్రయాణం కూడా ఆ హక్కులో భాగమే. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి స్కూల్ బస్సు, ఆర్టీసీ బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌లు తప్పనిసరిగా ఉండాలి” అని పేర్కొన్నారు. అలాగే జిల్లాలోని అన్ని స్కూల్ బస్సులు, ఆర్టీసీ బస్సుల్లో భద్రతా పరికరాల లభ్యతపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.